Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 7] AMARAVATI, THURSDAY, 8th FEBRUARY, 2024.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 8th February, 2024.

### L. A. Bill No. 7 of 2024

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fifth Year of Republic of India as follows,-

Short title and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2024.

(2) It shall come into force on such date as the Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint.

Amendment of Schedule.

Act No. 3 of 2016.

2. In the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016, in the Schedule, after serial No. 10, the following entries shall be inserted in Columns (1) ,(2) ,( 3) and (4), respectively, namely-

| Sl. No. | Name and location (address) of the Private University | Name and Address of the Sponsoring Body | Details of registration of the sponsoring body |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 11 | Annamacharya University, Rajampet, Annamayya District | Annamacharya Educational Trust, Thallapaka Panchayath, New Boyanapalli, Rajampet, Annamayya District | Reg.No.135/IV/97<br>Dated: 13.08.1997 |
| 12 | Godavari Global University, Rajamahendravaram, East Godavari District. | Sri Koundinya Educational Society, Chaitanya Knowledge City, Rajamahendravaram | Reg.No: 600/97<br>Dated: 13.10.1997 |
| 13 | Aditya University, Surampalem, Kakinada District. | Aditya Academy, Srinagar, Kakinada, Kakinada District. | Reg.No: 167/84<br>Dated: 21.04.1984 |

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh remains steadfast in its commitment for delivering high-quality education and ensuring accessibility for deserving students from socially and economically disadvantaged backgrounds. To this end, the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (Act No.3 of 2016) facilitates the establishment of private universities within the brownfield category. These universities are formed by upgrading well-performing colleges that meet specified criteria outlined in the Act, including NAAC/NBA accreditations, NIRF rankings, joint certification of degrees with top 100 universities, and provision for government quota.

Consequently, three educational trusts have submitted proposals to elevate their colleges to private universities within the brownfield category. Following a thorough assessment of their colleges' operations, detailed project reports (DPR), and compliance with statutory requirements under the Act, as well as the recommendations from the Expert Committee established for this purpose, the Government intends to authorize the sponsoring bodies to establish three private universities, namely:

1. Annamacharya University, Rajampet, Annamayya District
2. Godavari Global University, Rajamahendravaram, East Godavari District.
3. Aditya University, Surampalem, Kakinada District

These Universities will offer programs that fulfill the requisite joint certification of degrees with top 100 universities as mandated by the Act

In view of the above, in accordance with the provisions of the A.P. Private Universities (Establishment and Regulation) Act, 2016, these shall be included in the Schedule of the Act, through legislative amendment by the State Legislature. Therefore, the Government has decided to amend the Schedule of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016, to incorporate the three aforementioned universities.

This Bill seeks to give effect to the above decisions.

**BOTCHA SATYANARAYANA**
MINISTER OF EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BOTCHA SATYANARAYANA**
MINISTER OF EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH

## MEMORANDUM UNDER RULE 95 OP THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2024 after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BOTCHA SATYANARAYANA**
MINISTER OF EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH

**Dr. P. P. K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2024, ఫిబ్రవరి నెల, 8వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2024లోని 7 వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2024 అని పేర్కొనవచ్చును. .

(2) ఇది, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

అనుసూచికి సవరణ. 2016లోని 3వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016లోని అనుసూచిలో క్రమ సంఖ్య 10 తరువాత (1), (2), (3) మరియు (4) గడులలో వరుసగా ఈ క్రింది నమోదులను చొప్పించవలెను, అవేవనగా,-

| క్రమ సంఖ్య | పేరు మరియు ప్రదేశము ప్రైవేటు విశ్వవిద్యాలయము (చిరునామా) | ప్రాయోజిత సంస్థ పేరు మరియు చిరునామా | ప్రాయోజిత సంస్థ రిజిస్ట్రేషన్ వివరములు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 11. | అన్నమాచార్య విశ్వవిద్యాలయము, రాజంపేట, అన్నమయ్య జిల్లా. | అన్నమాచార్య విద్యా ట్రస్టు, తాళ్ళపాక పంచాయతీ, న్యూ బోయినపల్లి, రాజంపేట, అన్నమయ్య జిల్లా. | రిజిస్ట్రేషన్ నెం.135/IV/97 తేదీ: 13-08-1997 |
| 12. | గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయము, రాజమహేంద్రవరము, తూర్పుగోదావరి జిల్లా. | శ్రీకొండిన్య విద్యా సొసైటీ, చైతన్య నాలెడ్జ్ సిటీ, రాజమహేంద్రవరము. | రిజిస్ట్రేషన్ నెం:600/97 తేదీ:13-10-1997 |
| 13. | ఆదిత్య విశ్వవిద్యాలయము, సూరంపాలెం, కాకినాడ జిల్లా. | ఆదిత్య అకాడమీ, శ్రీనగర్, కాకినాడ, కాకినాడ జిల్లా. | రిజిస్ట్రేషన్ నెం:167/84 తేదీ:21-04-1984 |

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత నాణ్యమైన విద్యను అందించడానికి, సామాజికంగా మరియు ఆర్థికంగా ప్రతికూలత నేపథ్యమున్న అర్హతగల విద్యార్థులకు ప్రవేశ యోగ్యం కల్పించడానికి అచంచలమైన నిబద్ధతను కలిగివున్నది. ఈ లక్ష్యాన్ని సాధించుటకు గాను, బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీలో ప్రైవేటు విశ్వవిద్యాలయముల స్థాపనకు, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (2016లోని 3వ చట్టము) సుగమం చేస్తున్నది. ఎన్ఎఎసి/ఎన్‌బిఎ గుర్తింపులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగులు, 100 అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ మరియు ప్రభుత్వ కోటా నిబంధనతో సహా, చట్టంలో పొందుపరచిన నిర్దిష్టమైన ప్రమాణాలను పాటించి ఉన్నతమైన పనితీరును ప్రదర్శించిన కళాశాలల స్థాయిని పెంచడం ద్వారా, ఈ విశ్వవిద్యాలయములు ఏర్పాటు చేయబడినవి.

పర్యవసానంగా, మూడు విద్యా సంబంధమైన ట్రస్టులు, వారి యొక్క కళాశాలలను, బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీలో, ప్రైవేటు విశ్వవిద్యాలయాలుగా స్థాయిని పెంచాలని ప్రతిపాదనలు దాఖలు చేశాయి. వారి కళాశాలల కార్యకలాపాలు, సవివరమైన ప్రాజెక్టు నివేదికలు (డిపిఆర్) మరియు చట్ట ప్రకారం అవసరమైన వాటిని చట్టబద్ధంగా పాటించాయా, ఇందు నిమిత్తం ఏర్పాటు చేయబడిన నిపుణుల కమిటీ నుండి అందిన సిఫారసులను కూడా క్షుణ్ణంగా మదింపు చేసిన వాటి ననుసరించి, మూడు ప్రైవేటు విశ్వవిద్యాలయముల స్థాపనకు ప్రాయోజిత సంస్థలకు అధికారమీయడానికి ప్రభుత్వము అభిలషిస్తున్నది, అవేవనగా:

1. అన్నమాచార్య విశ్వవిద్యాలయము, రాజంపేట, అన్నమయ్య జిల్లా.
2. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయము, రాజమహేంద్రవరము, తూర్పుగోదావరి జిల్లా.
3. ఆదిత్య విశ్వవిద్యాలయము, సూరంపాలెం, కాకినాడ జిల్లా.

ఈ విశ్వవిద్యాలయములు, చట్టములో నిబంధించబడిన విధంగా 100 అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఉమ్మడి ధ్రువీకరణ డిగ్రీలకు అవసరమైన వాటిని నెరవేర్చే కార్యక్రమములను అందిస్తాయి.

పై పరిస్థితి దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016లోని నిబంధనలను పురస్కరించుకొని, రాష్ట్ర శాసనమండలిచే శాసన సవరణ ద్వారా, వీటిని చట్టములోని అనుసూచిలో చేర్చవలసియున్నది. అందువలన, పైన పేర్కొన్న మూడు విశ్వవిద్యాలయాలను చేర్చడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016లోని అనుసూచిని సవరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుచేయడానికి ఉద్దేశిస్తున్నది.

బొత్స సత్యనారాయణ
విద్యా శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బొత్స సత్యనారాయణ
విద్యా శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2024ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ
విద్యా శాఖ మంత్రి

**డా. పి.పి.కె. రామాచార్యులు,**
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.